కవర్ స్టోరీ



# నూన్-చీ!

కె.ఫార్ములా

కవిత్వం చదివితే భావుకత పెరుగుతుంది. కథలు చదివితే సమాజం అర్థం అవుతుంది. కావ్యాలు చదివితే పదకోశం సొంతం అవుతుంది. అదే, మనుషుల్ని చదివితే.. జీవితం మీదే అవుతుంది. బంధాలు బలపడతాయి. అపోహలు తొలగిపోతాయి. ఆత్మీయతలు పరిఢవిల్లుతాయి. కొరియన్ల ఆనంద రహస్యం, విజయ సూత్రం కూడా ఆ మనసు ఫార్ములా మీదే ఆధారపడి ఉంటుంది. 'నూన్-చీ' ప్రసాదించిన మనోబలంతోనే దక్షిణ కొరియా అతి తక్కువ కాలంలోనే అత్యంత శక్తిమంతమైన దేశంగా ఎదిగింది. ఆ విజయం వెనుక పెద్దపెద్ద నేతల్లేరు. 'నూన్-చీ' తెలిసిన సామాన్య ప్రజలే ఉన్నారు. ఆ మంచిని మనతో పంచుకోడానికి సిద్ధంగా ఉన్నారు వారు.